శుక్రవారం । తెలంగాణ
15 మే 2026

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నగునూరి నర్సాగౌడ్

**బుగ్గారం, మే 14 (నినాదం)**
బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నగునూరి నర్సాగౌడ్ ఎన్నికయ్యారు. జగిత్యాల జిల్లా అధ్యక్షులు గజేంగి నందయ్య గురువారం బుగ్గారం మండల అధ్యక్షుడిగా నగునూరి నర్సాగౌడ్ ఎన్నికైనట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నర్సాగౌడ్ నేపథ్యం చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా సోషల్ మీడియా వేదికగా పార్టీ కార్యక్రమాలను సంక్షేమాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరుస్తూ అందుబాటులో ఉంటారు. నర్సా గౌడ్ తండ్రి గతంలో ఎంపీటీసీగా పని చేశారు అప్పటినుండే నర్సా గౌడ్ రాజకీయాల్లో చురుకుగా పని చేస్తూ ప్రజల్లో తనకంటూ పేరు తెచ్చుకొని తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు. గత పాలకుల సమయంలో ఎన్నో అక్రమంగా కేసులకు గురైనప్పటికీ నమ్ముకున్న పార్టీని నాయకున్ని ఏనాడు వదలలేదు తనకున్న కమిట్మెంట్తో పార్టీ కోసం పని చేశారు.గతంలో ఎంపీటీసీగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉంటూ పనిచేస్తూ వస్తున్నారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా యువ నేతగా ప్రజలతో ఎప్పటికప్పుడు కమ్యూనికేట్ అవుతూ పనిచేస్తున్నారు. నగునూరి నర్సాగౌడ్ బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్నికవ్వడం పట్ల పలువురు నాయకులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు

## సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ శ్రేణులు

**సుల్తానాబాద్, మే 14 (నినాదం):**
నూతనంగా సుల్తానాబాద్ సిఐగా బాధ్యతలు చే పట్టిన పి రంజిత్ రావును బీఆర్ఎస్ శ్రేణులు సు ల్తానాబాద్ మండలంగర్రెపల్లి సింగిల్ విండో చైర్మ న్ జూపల్లి సందీప్ రావు,మండల కన్వీనర్ బో యిని రాజమల్లు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అ ధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సూర శ్యామ్, సుద్దాల సర్పంచ్ ఒజ్జ సంపత్ మ ర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించా రు.

## అనుమతి లేకుండా అడ్మిషన్లు చేపడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**టీఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా**



**నిజామాబాద్ ప్రతినిధి, మే 13 (నినాదం) :**
పాఠశాలలను నడిపేందుకు అనుమతి లేకుండానే అడ్మిషన్లు చేపడుతున్న పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టీఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా అన్నారు. ఈ విషయమై గురువారం జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జ్వాలా మాట్లాడుతూ నగరంలో సుభాష్ నగర్ లో మూడు, వినాయక్ నగర్ లో మూడు, కంఠేశ్వర్ లో రెండు, ఖిల్లా ప్రాంతంలో ఒక స్కూల్ ఎటువంటి అనుమతి లేకుండా నడుపుతున్నారని తెలిపారు. నగరంలో ఎక్కడా చూసినా హోర్డింగ్స్ పెడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ ఫీజులు గుంజుతున్నారని అన్నారు. సమ్మర్ క్యాంప్ పేరిట అడ్మిషన్స్ చేపడుతూ విద్యార్థులను ప్రలోభాలకు గురి చేస్తున్నారు. తక్షణమే ఎటువంటి అనుమతి లేకుండా నడుపుతున్న ఈ 9 పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆమె డీఈఓ ని కోరారు. దీనిపై స్పందించిన డీఈఓ తక్షణమే ఆ పాఠశాలలకు నోటీసులు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ఖమ్మం, మే 14(నినాదం ):**
ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు చెప్పిన పిల్లల ప్రకారం.. ఖమ్మం ఖానాపురం హవెలి పోలీస్ స్టేషన్ టౌన్ ఏసీపీ రమణమూర్తి ఆదేశాల మేరకు బుధవారం ఖానాపురం హవేలీ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సర్కిల్ నందు వాహనాలు తనిఖీ చేయుచుండగా గుండెబోయిన జంగయ్య, 49 సం, యాదవ్, చెన్నుగూడెం, నర్సింగ్ బట్ల గ్రామం, నల్గొండ జిల్లా అను వ్యక్తి ని పట్టుకొని విచారించగ తనకు చెందిన లారీలలో డ్రైవర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొయ్యలగూడెం ప్రాంతం నుండి ఎలాంటి చెల్లుబాటు అయ్యే రవాణా అనుమతులు, లేకుండా అక్రమంగా ఇసుకను లోడ్ చేసి తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మోసపూరితంగా ఖమ్మం ప్రాంతంలోని ఇసుక వ్యాపారులకు అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్నాడాని, గతంలో కూడా ఇటువంటి ఇసుక అక్రమ రవాణా నేరము ల కు పాలుపడగ ఖమ్మం, నల్గొండ జిల్లా లో కేసులు నమోదు చేసినారు. అయినప్పటకి అతని ప్రవర్తన లో మార్పు రాలేదు మరలా అదే విధమైన ఇసుక అక్రమ రవాణా నేరము కు పాల్పడగా ఖానాపురం హవేలి పోలీస్ వారు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినారు.

## మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు

**గద్వాల బ్యూరో మే 14 ( నినాదం)**



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మొక్కజొన్న కొనుగోలుపై గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యమును తరలించడానికి అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలన్నారు. గోదాముల కొరత లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా నోడల్ అధికారులను నియమించినందున నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా చూడాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ డిఎం చంద్రమౌళి, ఆర్టీవో టీవీ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వృద్ధురాలి అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**మునుగోడు, మే 14 (నినాదం):**
ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో తాను ఎప్పుడూ ముందుంటాడని మరోసారి నిరూపించుకున్నాడు రాంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా. మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ మండలం. రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన, కావటి రాములమ్మ (80) బుధవారం కన్నుమూశారు. అట్టి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ వెంటనే స్పందించి వారి నివాసానికి చేరుకొని. వృద్ధురాలి పార్థివ దేనికి పూలమాలవేసి, నివాళులర్పించి. కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా .5 వేల రూపాయలు నగదును అందజేశారు. ఒక సామాన్య కుటుంబానికి కష్టం వచ్చినప్పుడు ప్రజా ప్రతినిధిగా ఆయన చూపిన చొరవను గ్రామస్తులు ఎంతగానో కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కారంగు నర్సింహా, భీమనగొని యాదయ్య, బండి హనుమంతు, వార్డు సభ్యులు లపంగి మహేందర్, సిరుపంగి శ్రీనివాస్, పగిళ్ల వంశీ, కావటి యాదయ్య, కావటి శ్రీను, బేత జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకం..

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నాం
- పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ మే 14 (నినాదం)**
సమాజంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తమ తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం బిజినపల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించే సాధనమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని డిఇఓ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ క్లాస్‌రూములు, ఆంగ్ల మాధ్యమ బోధన, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వంటి పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని పిల్లలను ప్రతిరోజూ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెరగడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, పిల్లల చదువుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. పిల్లలలో మొబైల్ ఫోన్ సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించి, చదువుపై దృష్టి కేంద్రీకరించేలా తల్లిదండ్రులు మార్గనిర్దేశనం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల విద్యా పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై తల్లిదండ్రులతో చర్చించారు. పాఠశాలల్లో పరిశుభ్రత, హరిత వాతావరణం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డీఈఓ సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల కేంద్రంలో ప్రధాన వీధుల్లో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న వసతులను విద్యా ప్రమాణాలను అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్య అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా కొల్లా రాంబాబు

**వైరా మే 14 (నినాదం):**
వైరా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రస్తుత వైరా లైన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు తెలిపారు. ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో స్థానిక సాయిబాబా మందిరంలో హాజరైన వైరా లైన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో వైరా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా కొల్లా రాంబాబును, ఉపాధ్యక్షులుగా చెరుకూరి శ్రీనివాసరావు, మరికంటి గోపాల్, సెక్రటరీగా గద్దె నీరజ, కోశాధికారిగా సుగ్గల మాధవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు జిఎంటి కోఆర్డినేటర్ గా ఏపూరి రాజారావు, జి ఈ టి కోఆర్డినేటర్ గా నంబూరి రామారావు, జీఎస్టీ కోఆర్డినేటర్ గా కొమిరిశెట్టి శ్రీధర్, పి ఆర్ ఓ గా గద్వాల రవీందర్ లు ఎన్నికైనట్లు బుచ్చి రామారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ 20 సంవత్సరాలు పూర్తి చేసుకుని వైరా లయన్స్ క్లబ్ 21వ వసంతంలోకి అడుగుపెడుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. వైరా లయన్స్ క్లబ్ కు ఎంతో ఘన చరిత్ర ఉందని, పూర్వాధ్యక్షుల సహకారం, అంకితభావంతో కూడిన సభ్యుల సేవా దృక్పథంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది అన్నారు. వైరా లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఈ లో రెండు తెలుగు రాష్ట్రాల్లో మన్ననలు పొందిందన్నారు. ఈ ఎన్నికను లైన్స్ క్లబ్ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్, జిల్లా విజన్ కోఆర్డినేటర్ వుంద్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ చింతూరు నాగేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు, మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, ఎల్ సి ఐ ఎఫ్ చింతలపూడి వెంకటేశ్వరరావు, లైన్స్ క్లబ్ జిల్లా సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల ప్రసాదరావు, గజ్జల కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యం బాబు, నూకల శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, కిషన్ రాయ్, మిట్టపల్లి వెంకటరమణ, శివ నాగభూషణం, శ్రీనివాసరావు, కన్యాదారి హనుమాయమ్మ, నంబూరి శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షించారు.

# దొంగ వాహనాల దందా బట్టబయలు

**నకిలీ పత్రాలు లేని వాహనాల విక్రయం**
**పోలీసుల మెరుపు దాడిలో చిక్కిన నిందితులు**

**కాగజ్ నగర్ మే 14,(నినాదం )**
సిర్పూర్ (టి) మండల కేంద్రంలో గత కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న దొంగ వాహనాల వ్యాపారాన్ని పోలీసులు గుట్టు రట్టు చేశారు. ఎటువంటి పత్రాలు లేని వాహనాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి అమాయక ప్రజలకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటన వివరాల్లోకి వెళ్తే.. విశ్వసనీయ సమాచారం మేరకు మే 12, 2026న సిర్పూర్ (టి) పోలీసులు స్థానిక గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో గ్రామానికి చెందిన మహమ్మద్ ముకీద్. మహమ్మద్ మొయిజ్ అనే ఇద్దరు అన్నదమ్ములు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వీరిద్దరూ కలిసి ఇతర ప్రాంతాల నుండి దొంగిలించబడిన లేదా సరైన రికార్డులు లేని ద్విచక్ర వాహనాలను తక్కువ ధరకు సేకరిస్తున్నారు. ఆ వాహనాలకు ఎటువంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకపోయినప్పటికీ, అమాయక కొనుగోలుదారులను నమ్మించి భారీ లాభాలకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. సిర్పూర్ (టి) ఎస్.ఐ. డి. సాగర్ ఈ ఘటనపై తక్షణమే స్పందించి కేసు నమోదు చేశారు. నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారు. అక్రమంగా వాహనాలు కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరం. ఈ ముఠా వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా వీరు వాహనాలను ఎక్కడి నుండి తెస్తున్నారు అనే కోణంలో దర్యాప్తు వేగవంతం చేశాం. ప్రజలు వాహనాలు కొనేముందు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి అని అన్నారు నిందితులు మహమ్మద్ ముకీద్, మహమ్మద్ మొయిజ్ ఇద్దరు అన్నదమ్ములు తక్కువ ధరకు వాహనాలు వస్తున్నాయని ఆశపడి నకిలీ వాహనాలు కొని ఇబ్బందులు పడవద్దని సూచన పోలీసులు తెలిపారు. ప్రస్తుతం నిందితులు ఇద్దరినీ రిమాండ్‌కు తరలించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ దాడులతో మండలంలోని అక్రమ వాహనదారుల్లో కలకలం మొదలైంది. నిందితుల దగ్గర నుండి మరొక బైక్ మిస్ అయింది అన్నట్టు సమాచారం

# అన్నదాత ఆగ్రహం..

- రాజీవ్ రహదారిపై రైతుల రాస్తారోకో..
- నిలిచిన వాహనాలు ఇబ్బందుల్లో ప్రయాణికులు..
- మమత రైస్ మిల్లు ముందు రైతుల ఆందోళన
- సంఘటన స్థలానికి చేరుకున్న, ఎస్సై చంద్రకుమార్

**సుల్తానాబాద్, మే 14(నినాదం):**
జిల్లా కలెక్టర్ మాకు న్యాయం చేయాలని పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల రైతులు మమత రైస్ మి ల్లు వద్ద ఆందోళన చేపట్టారు. తమ వడ్లు దించు కో వాలంటే, రెండు రోజులు గడుస్తున్నా, ఇంతవర కు ధాన్యం దించడం లేదని, ఏం చేసుకుంటారో చే సుకో అంటూ రైస్ మిల్లు యాజమాన్యం తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. గురువారం సుల్తానాబాద్ మండలం కాట్నప ల్లి శివారులో గల మమత రైస్ మిల్లు రాజీవ్ రహ దారి ముందు రైతులు తమ యొక్క వరి ధాన్యం ట్రాక్టర్లతో రాజీవ్ రహదారిని దిగ్బంధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాకు మమత రైస్ మిల్లు కు వడ్లు కేటాయించారని, రెండు రోజు లు గడుస్తున్నా, ఇంతవరకు మా యొక్క వడ్లను రైస్ మిల్లు యజ మాని దించడం లేదని, అడుగు తే హమాలి లేరంటూ, తమ యొక్క రైస్ మిల్లులో బియ్యాన్ని లోడ్ చేసి పంపిస్తున్నారని వాపోయా రు, మీ వడ్లకేం తొందర మెల్లగా దించుతాం అం టూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో రైతులు రాజీవ్ రహదారిపై తమ ట్రాక్టర్లతో రోడ్డుకు అడ్డం గా పెట్టి ఆందోళనకు దిగారు. దీంతో విషయం తె లుసుకున్న ఎస్సై చంద్రకుమార్ సంఘటన స్థలాని కి చేరుకొని రాస్తారోకో ఆందోళన కార్యక్రమాన్ని వి రమించారు. ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా ఇబ్బంది కలిగించవద్దని ఎస్సై చంద్రకుమార్ రైతు లకు సూచించిన, వినకుండా ఆందోళన కార్యక్ర మాన్ని ఉదృతం చేశారు. ఒకపక్క జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే విజయ రమణారావు రైతులకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా రైస్ మిల్లు యజమాను లు వరి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూ చించినా, రైతులకు న్యాయం జరగటం లేదని అన్నారు. గత రెండు రోజులుగా రైస్ మిల్లు వద్ద ఇబ్బందులు పడుతు న్నామని, మా బాధలు ప ట్టించుకునే నాధుడే లేదని ఎస్ఐ చంద్రకుమార్ ముందు వాపోయారు. జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు సమాచారం ఇచ్చిన రైస్ మిల్ యాజమాన్యం స్పందించలేదని ఆరోపించారు. తీవ్ర ఎండాకాలం కావడంతో ఒకప క్క వర్షం భయం, మరో పక్క వడ్లు దించు కోమని రైస్ మిల్లు యాజమాన్యం హుకుం జారీ చేస్తున్నా, మా యొక్క వడ్లను వేరొక రైస్ మిల్లుకు అలాట్, చేయాలని వేడుకున్నా, సంబంధిత అధికారులు రైస్ మిల్లు యాజమాన్యం స్పందించలేదని తెలి పారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రైతు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యా న్ని త్వరితగతిన కేటాయించిన రైస్ మిల్లు యజ మానులు దించుకునే విధంగా చర్యలు చేపట్టాల ని కోరారు. దాదాపు గంటసేపు రాస్తారోకో చేయ డంతో ఎండాకాలం కావడంతో రాజీవ్ రహదారి వెంట ప్రయాణిస్తున్న వాహన దారులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అసహనం వ్యక్తం చేశారు. ఎస్సై చంద్రకుమార్, చొరవ తీసుకొని రైస్ మిల్ యాజమాన్యంతో, మాట్లాడి రైతుల ధాన్యా న్ని దించుకోవాలని సూచించడంతో రైతులు శాం తించారు. కాగా కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు కేటాయించిన వడ్లను దించుకోవడానికి రైస్ మిల్లుల యజమానులు రైతులను ఇబ్బంది లకు గురి చేస్తున్నారన్న విమర్శలున్నాయి. ఇప్ప టికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఇలాం టి సంఘటనలు పునరావృతం కాకుండా చూసు కోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.





## ఎన్యుమరేటర్లకు పూర్తి వివరాలను అందించాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నల్లగొండ ప్రతినిధి మే 14 (నినాదం)**
జనగణనలో భాగంగా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తి వివరాలను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. గురువారం తన క్యాంపు కార్యాలయానికి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు రాగా, 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలన్నింటిని సమర్పించినట్లు ఆయన తెలిపారు. జన గణనలో భాగంగా ఎన్యుమరే టర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలను సేకరిస్తారని, అందువలన జిల్లాలోని పౌరులందరూ 33 ప్రశ్నలకు సంబంధించిన పూర్తి వివరా లను అందించి జనగణన త్వరితగతిన పూర్తయ్యేందుకు సహ కారం అందించాలని కోరారు. జనగణన దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందని, వివిధ రకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర ఉన్నారు.

## యువతి వివాహానికి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా

**మునుగోడు, మే 14 (నినాదం):**
తండ్రి మరణించి పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న నిరుపేద ముస్లిం యువతి వివాహానికి అండగా నిలిచారు మునుగోడు శాసనసభ్యులు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మునుగోడు పట్టణానికి చెందిన, షాహిదా భర్తను కోల్పోయి అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబాన్ని నెట్టు కొస్తుంది...ఎదిగొచ్చిన తన కూతురి వివాహం చేయడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన వెంటనే తన కుమార్తె వివాహానికి గాను, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు... హామీ మేరకు గురువారం లక్ష రూపాయల చెక్కు ను పంపియగా అట్టి చెక్కును మునుగోడు పట్టణ స్థానిక నాయకులు వెళ్లి పెళ్లి కూతురుకు అందించారు. నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా తన సొంత బిడ్డలుగా బావిస్తూ చేతనైన సహాయం చేస్తూ ఆదరిస్తున్న మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని జన్మ జన్మలకు గుర్తుంచుకుంటామని అన్నారు షాహీదా కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఈత కు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి బాలుడు మృతి,

**మునుగోడు, మే 14 (నినాదం):**
మండలం పరిధిలోని పులిపలుపుల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. చెరువులోకి ఈతకెళ్లి 13 ఏళ్ల బాలుడు చనిపోయాడు పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. మునుగోడు మండలం పులిపలుపుల గ్రామానికి చెందిన, కాయితా అఖిల్, తండ్రి లక్ష్మయ్య, వయసు 13 సంవత్సరాలు అనే బాలుడు గురువారం ఉదయం 11:30 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన, అతని స్నేహితుడు అయిన గోలి గణేష్ తో కలిసి పులిపలుపుల గ్రామా శివారు లో గల చెరువులో ఈత నేర్చుకోవడానికి వెళ్ళినాడు. మధ్యాహ్నం 12:18 గంటల సమయంలో కాయితా అఖిల్ పులిపలుపుల గ్రామా శివారు లో గల చెరువులో ఈత నేర్చుకుంటూ, ప్రమాదవశాత్తు చెరువులోని నీటిలో మునిగి ఈత రాక చెరువు లోనే చనిపోయినాడు. ఇట్టి విషయంలో మృతిని తండ్రి లక్ష్మయ్య మునుగోడు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇరిగి తెలిపారు.